Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

శుక్రవారం 01-05-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 319 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## రైతు రుణమాఫీపై హైకోర్టుకు హరీశ్ రావు

### : ధర్మాసనం కీలక ఆదేశాలు



**న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ అమలు తీరుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హైకోర్టు ను ఆశ్రయించారు. రాష్ట్రంలో అర్హులైన అనేకమంది అన్నదాతలకు రుణమాఫీ కావడం లేదని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన దాఖల చేసిన పిటిషన్‌పై హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకం అర్హులైన రైతులకు కూడా అందడం లేదని హరీశ్ రావు తరపు న్యాయవాది ఆరోపించారు.

## ఇటుక కూలీ నుంచి ట్రాఫికింగ్ కింగ్‌పిన్ మురుగన్ లింకులపై దర్యాప్తు



**న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం):** :సంచలనం సృష్టిస్తున్న హైదరాబాద్‌లో చైల్డ్ ట్రాఫికింగ్ ఎపిసోడ్‌లో మాఫియా నెట్ వర్క్ అందరిని షాక్ కు గురిచేస్తోంది. హైదరాబాద్‌లో చిన్నారుల అక్రమ రవాణాకు కొన్ని ఫెర్టిలిటీ సెంటర్లు సహకరించడం కలకలం రేపుతోంది. చిన్నారుల అక్రమ రావాణాకు సహకరిస్తున్న మూడు ఫెర్టిలిటీ సెంటర్లలో గుజరాత్ పోలీసులు సోదాలు నిర్వహించారు. చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్‌ను అరెస్టు చేసిన గుజరాత్ పోలీసులు అతడి నెట్ వర్క్ పై ఆరా తీస్తున్నారు. మురుగన్ గ్యాంగ్‌తో ఫెర్టిలిటీ సెంటర్ల సంబంధాలపై విచారణకు హైదరాబాద్ వచ్చిన గుజరాత్ పోలీసులు.. కూకట్ పల్లి, సికింద్రాబాద్, బంజారాహిల్స్ లో సోదాలు చేశారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు

### జూలై 31 వరకు 25 శాతం రాయితీ



- 25% డిస్కౌంట్ అమలు
- ఆదాయం అంచనాలకు షాక్
- రూ.2వేల కోట్లే వసూళ్లు
- దరఖాస్తులు లక్షల్లో
- 6 లక్షల అప్లికేషన్లు రిజెక్ట్
- ఫీజు చెల్లింపులు తక్కువే
- 2 లక్షలకే ప్రొసీడింగ్స్
- మూడు శాఖల వెరిఫికేషన్
- రాయితీతో పెరిగిన వసూళ్లు
- మరోసారి అవకాశం ఇచ్చిన ప్రభుత్వం

మిగతాది 2 లో

**న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం):** లే అవుట్ రెగ్యులరైజ్ స్కీం(ఎల్ఆర్ఎస్)కు ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. కానీ ప్రభుత్వం మాత్రం భారీగా ఆశలు పెట్టుకున్నది. వీటి ద్వారా ప్రభుత్వం రూ.10వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనావేసింది. కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా గతేడాది నాలుగు నెలల్లో రూ.రెండువేల కోట్ల ఆదాయం మాత్రమే సమకూరింది. అయినా సరే 'ఎంతవస్తే.. అంతే.. 25శాతం రాయితీ గడువు ఇద్దాం.' అంటూ మరోసారి మూడు నెలల పాటు మే 1 నుంచి 31జులై వరకు రాయితీ కల్పిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. గతంలో సుమారు ఆరు లక్షలకుపైగా దరఖాస్తుదారులు ఫీజు చెల్లించినా.. రెండు లక్షల మందికి మాత్రమే ప్రొసీడింగ్స్ ఇచ్చారు.

ఎల్ఆర్ఎస్ ప్రోగ్రెస్..

రాష్ట్రవ్యాప్తంగా 26.15లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయి. 6.04లక్షల దరఖాస్తులను తిరస్కరించారు. 20.11లక్షల దరఖాస్తులకు అధికారులు ఫీజు ఇంటిమేషన్ లెటర్లు పంపించారు. ఇప్పటి వరకు 6.26లక్షల మంది దరఖాస్తుదారులు మాత్రమే ఫీజు చెల్లించారు. వీటిలో సుమారు రెండు లక్షల మందికి అధికారులు ప్రొసీడింగ్స్ జారీచేశారు. అయితే ఇరిగేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి దరఖాస్తులను వెరిఫై చేస్తున్నారు. ఈ మూడు శాఖలకు సంబంధించిన అధికారులు పరిశీలించిన తర్వాతనే ఫైనల్ ప్రొసీడింగ్స్ ఇచ్చారు.

ఆదాయంపైనే ఆశలు..

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ద్వారా ఇప్పటివరకు రూ.రెండు వేల కోట్ల ఆదాయం వచ్చింది. ఫీజులో రాయితీ ఇవ్వకముందు(20 ఫిబ్రవరి 2025) రూ.114.73కోట్ల ఆదాయం సమకూరింది.ప్రభుత్వం ఫిబ్రవరి 20 నుంచి 25శాతం రాయితీ కల్పిస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.

## వీహెచ్‌కు బీసీ సంక్షేమ సలహాదారు పదవి



2 లో

**న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం):** మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు కు తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రాష్ట్ర మంత్రి హోదాతో ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి సలహాదారుగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. వీ. హనుమంతరావుకు నెలకు రూ. 1,00,000 వేతనం ప్రభుత్వం చెల్లిస్తుంది. ఒకవేళ ప్రభుత్వ క్వార్టర్ కేటాయించని పక్షంలో, నెలకు రూ. 50,000 ఇంటి అద్దె భత్యం పొందే వీలుంది. విధి నిర్వహణలో సొంత వాహనాన్ని ఉపయోగిస్తే నెలకు రూ. 30,000 కన్వేయన్స్ అలవెన్స్‌తో పాటు, రూ. 15,000 ఇంధన ఖర్చులను ప్రభుత్వం భరిస్తుంది. దీనికి అదనంగా, డ్రైవర్‌తో కూడిన ప్రభుత్వ వాహనాన్ని పొందే వెసులుబాటు కూడా ఆయనకు ఉంటుంది. అఖిల భారత సర్వీసు అధికారులు, మంత్రులతో సమానంగా వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కూడా వీహెచ్‌కు వర్తిస్తుంది.

## జర్నలిస్టులకు గుడ్ న్యూస్

### నేటి నుంచి కొత్త అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ




2 లో

## కల్వకుంట్ల కవితకు లైన్ క్లియర్

### టీఆర్ఎస్ పార్టీకి సీఈసీ ఆమోదముద్ర



2 లో

**న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త పరిణామం చోటుచేసుకుంది. 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పేరును అధికారికంగా కల్వకుంట్ల కవితకు కేటాయిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది

## రూ.2,540 కోట్లుతో అమరావతి అభివృద్ధి

### ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్

**న్యూస్ డెస్క్,30 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ భేటీ అయిన విషయం తెలిసిందే. అయితే పలు ప్రాజెక్టులకు మంత్రులు ఆమోదం తెలిపారు. అమరావతి లో మొత్తం రూ.2,540 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రాష్ట్ర సచివాలయం గ్లాస్ క్లాడింగ్ పనులకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే అసెంబ్లీ పరిసరాల్లో సివిల్ వర్క్స్‌కు రూ.798 కోట్ల ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. ఉండవల్లి జోన్‌లో మౌలిక వసతులకు రూ. 580 కోట్ల ప్రణాళికకు ఆమోద ముద్ర వేశారు.



2 లో

## రాష్ట్ర భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి నియామకం



Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శుక్రవారం 01-05-2026


# కల్వకుంట్ల కవితకులైన్ క్లియర్ టీఆర్ఎస్ పార్టీకి సీఈసీ ఆమోదముద్ర

న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త పరిణామం చోటుచేసుకుంది. 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పేరును అధికారికంగా కల్వకుంట్ల కవితకు కేటాయిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది. ఈ మేరకు పార్టీ పేరును అధికారికంగా గుర్తిస్తూ ఎన్నికల సంఘం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ఇటీవల మేడ్చల్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో ఈనెల 25న నిర్వహించిన సభలో కల్వకుంట్ల కవిత 'తెలంగాణ రాష్ట్ర సేన' పార్టీ తన పేరును ప్రకటించారు.

అయితే, జనవరి 2026లో ఈసీ నిబంధనలకు అనుగుణంగా తెలంగాణ ప్రజా జాగృతి, తెలంగాణ జాగృతి, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ రాష్ట్ర సేన, తెలంగాణ ప్రజాశక్తి అంటూ మొత్తం 5 పేర్లతో దరఖాస్తు చేసుకున్నారు. అందులో మూడో ప్రాధాన్యతగా ఇచ్చిన 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పేరుకు సీఈసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందుకు సంబంధించిన అధికారిక లేఖను ఎన్నికల సంఘం అధికారులు బంజారాహిల్స్‌లోని కవిత నివాసానికి వెళ్లి స్వయంగా ఆమెకు అందజేశారు. దీంతో టీఆర్ఎస్ పేరు ఇప్పుడు అధికారికంగా కల్వకుంట్ల కవిత సారథ్యంలోని 'తెలంగాణ రక్షణ సేన' సొంతం కావడంతో బీఆర్ఎస్‌కు కాస్త ఇబ్బందికరంగా మారినట్లైంది.

# వీహెచ్‌కు బీసీ సంక్షేమ సలహాదారు పదవి

న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం): మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు కు తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రాష్ట్ర మంత్రి హోదాతో ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి సలహాదారుగా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Advisor – Appointment of Sri V.Hanumantha Rao as Advisor to Government, BC Welfare & Development – Orders - Issued.

GENERAL ADMINISTRATION (SPL.A) DEPARTMENT

G.O.Rt.No.560 Dated :29-04-2026

***

ORDER:

Government hereby appoint Sri V.Hanumantha Rao as Advisor to Government, BC Welfare & Development in the rank and status of Minister of State in the State.

2. He will rank at Article 18 of the Warrant of Precedence, as a measure personal to the dignitary for the duration of the term of the office, without formal amendment to the State Table of Warrant of Precedence.

3. The terms and conditions of his appointment are as mentioned below:

| Sl.No | Description of Allowances and Facilities | | Amount | Action to be taken by |
|---|---|---|---|---|
| 1 | Salary | | Lump-sum Amount of Rs.1,00,000/- | |
| 2 | Special Allowances | | | |
| 3 | Sumptuary Allowances | | | |
| 4 | Rent free accommodation, if Govt. Quarter is allotted 'OR' House Rent Allowance on uniform basis in lieu of rented or own house. | | Rs. 50,000/- | BC Welfare Dept. |
| 5 | i. Conveyance Allowance (if using own car) ii. Fuel Charges | | Rs. 30,000/- Rs. 15,000/- | |
| 6 | Medical reimbursement | | On par with AIS Officers/ Ministers | GA(Poll.C) Dept. as per G.O.Rt. No.1494, GA(SC-A) Dept., dt. 1.7.2016 |
| | Staffing Pattern | | | |
| 7 | Private Secretary | 01 | -- | BC Welfare Dept. |
| 8 | D.E.O. | 01 | -- | |
| 9 | Office Subordinates | 02 | -- | |
| 10 | Driver (with vehicle) | 01 | -- | |
| 11 | (i) Phone at Residence (ii) Mobile Phone | 01 01 | -- | BC Welfare Dept. |

4. The expenditure on the above shall be met from regular budget of the B.C.Welfare Department.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

K.RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. వీ. హనుమంతరావుకు నెలకు రూ. 1,00,000 వేతనం ప్రభుత్వం చెల్లిస్తుంది. ఒకవేళ ప్రభుత్వ క్వార్టర్ కేటాయించని పక్షంలో, నెలకు రూ. 50,000 ఇంటి అద్దె భత్యం పొందే వీలుంది. విధి నిర్వహణలో సొంత వాహనాన్ని ఉపయోగిస్తే నెలకు రూ. 30,000 కన్వేయన్స్ అలవెన్స్‌తో పాటు, రూ. 15,000 ఇంధన ఖర్చులను ప్రభుత్వం భరిస్తుంది. దీనికి అదనంగా, డ్రైవర్‌తో కూడిన ప్రభుత్వ వాహనాన్ని పొందే వెసులుబాటు కూడా ఆయనకు ఉంటుంది. అఖిల భారత సర్వీసు అధికారులు, మంత్రులతో సమానంగా వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కూడా వీహెచ్‌కు వర్తిస్తుంది.

కార్యాలయ సిబ్బంది కేటాయింపు..

బీసీ సంక్షేమ శాఖ అభివృద్ధి సలహాదారు కార్యకలాపాల నిర్వహణ కోసం బీసీ సంక్షేమ శాఖ ప్రత్యేక సిబ్బందిని కేటాయించింది. ఇందులో ఒక ప్రైవేట్ సెక్రటరీ, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, ఇద్దరు ఆఫీస్ సబార్డినేట్లు, ఒక డ్రైవర్ ఉంటారు. ఈ నియామకానికి సంబంధించిన మొత్తం ఖర్చులను బీసీ సంక్షేమ శాఖ రెగ్యులర్ బడ్జెట్ నుంచి భరించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బీసీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వానికి కీలక సలహాలు అందించడంలో హనుమంతరావుకు ఉన్న అపారమైన రాజకీయ అనుభవం ఎంతగానో ఉపయోగపడనుంది.

# రైతు రుణమాఫీపై హైకోర్టుకు హరీశ్ రావు : ధర్మాసనం కీలక ఆదేశాలు




న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ అమలు తీరుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హైకోర్టు ను ఆశ్రయించారు. రాష్ట్రంలో అర్హులైన అనేకమంది అన్నదాతలకు రుణమాఫీ కావడం లేదని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన దాఖల చేసిన పిటిషన్‌పై హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకం అర్హులైన రైతులకు కూడా అందడం లేదని హరీశ్ రావు తరఫు న్యాయవాది ఆరోపించారు. ఒక్క సిద్దిపేట నియోజకవర్గంలోనే సుమారు 23 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదని కోర్టుకు తెలిపారు. రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో పూర్తి స్థాయిలో క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. రుణమాఫీ కాకపోవడం వల్ల రైతులు తీవ్ర మానసిక ఆవేదనకు గురవుతున్నారని, వారి తరఫున న్యాయం చేయాలని హరీవ్ రావు తరఫు న్యాయవాది కోరారు.

కోర్టులో ప్రభుత్వ వాదన.. హైకోర్టు సూచన

విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫు న్యాయవాది జోక్యం చేసుకుంటూ.. హరీశ్ రావు దాఖలు చేసిన ఈ పిటిషన్‌కు విచారణ అర్హత లేదని వాదించారు. ఇది సామాన్య ప్రజల సమస్య కాబట్టి, వ్యక్తిగత పిటిషన్‌కు బదులుగా ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసుకోవాలని సూచించారు. అయితే, ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ధర్మాసనం, ప్రజల సమస్య కాబట్టి 'పిల్' దాఖలు చేయాలని హరీశ్ రావుకు సూచించింది. కోర్టు సూచనను గౌరవిస్తూ హరీశ్ రావు తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. త్వరలోనే ఈ అంశంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.


# రూ.2,540 కోట్లుతో అమరావతి అభివృద్ధి ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్



న్యూస్ డెస్క్,30 ఏప్రిల్ (ఇది కద నిజం): ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ భేటీ అయిన విషయం తెలిసిందే. అయితే పలు ప్రాజెక్టులకు మంత్రులు ఆమోదం తెలిపారు. అమరావతి లో మొత్తం రూ.2,540 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రాష్ట్ర సచివాలయం గ్లాస్ క్లాడింగ్ పనులకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే అసెంబ్లీ పరిసరాల్లో సివిల్ వర్క్‌కు రూ.798 కోట్ల ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. ఉండవల్లి జోన్‌లో మౌలిక వసతులకు రూ. 580 కోట్ల ప్రణాళికకు ఆమోద ముద్ర వేశారు. కృష్ణానది ఫ్లడ్ ప్రొటెక్షన్ పనులకు సైతం మంత్రులు ఆమోదం చెప్పారు. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నిబంధనల్లో సవరణలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు బాధితుల గృహ యూనిట్ ఖర్చు పెంపునకు ఆమోదం తెలిపారు. ప్రస్తుతం కేబినెట్ భేటీ కొనసాగుతోంది. సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. అనంతరం మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# జర్నలిస్టులకు గుడ్ న్యూస్ నేటి నుంచి కొత్త అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ

న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. మే 1 నుంచి 10లోపు అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పష్టం చేసింది. 2022-2024 సంవత్సరాలకు గాను గతంలో జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇబ్బంది కలగకుండా కొత్త కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.



GOVERNMENT OF TELANGANA
INFORMATION AND PUBLIC RELATIONS DEPARTMENT:: HYDERABAD

From
The Special Commissioner
Information & Public Relations Dept.,
Samachar Bhavan,
Hyderabad.

To
All The District Collectors
in the State

Letter No. 010432/MR/2026, Dt. 28.04.2026

Sir / Madam,

Sub: I&PR Dept., MR Section- Convening of District Media Accreditation Committee meetings and issue of Accreditation cards – Req- Reg.

Ref: 1. G.O.Ms.No.252, GA(I&PR) Department, dated: 22.12.2025
2. G.O.Rt.No.103, GA (I&PR) Department, dated: 24.01.2026
3. G.O.Rt.No.229, GA (I&PR) Department, dated: 12.02.2026
4. Memo No.321/I&PR/2026, GA (I&PR) Dept., Dt.27.04.2026
5. Hon'ble Minister for I&PR Review meeting dt: 28.04.2026

***

It is to inform that the validity period of the Accreditation cards issued for the years 2022- 2024 is going to expire on 30.04.2026. The Hon'ble Minister for I&PR has convened a review meeting on 28.04.2026, wherein Hon'ble Minister issued instructions to convene the DMAC meetings in all the Districts on or before 30th April, 2026 and issue the accreditation cards to all the eligible journalists from 1st to 10th May, 2026.

Hence, all the District collectors are requested to complete the process as per the dates indicated above and furnish compliance report.

Yours faithfully,
Sd/- G. Mukunda Reddy
Spl. Commissioner

Copy to
The DPROs are instructed to complete the process immediately
Copy to RJD Multi Zone I and II to follow-up.


//f.b.o//

Addl. Director (MR)

కలెక్టర్లకు కీలక ఆదేశాలు..

సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ఏప్రిల్ 28న నిర్వహించిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు, స్పెషల్ కమిషనర్ జి.ముకుంద రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి జిల్లాలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశాలను ఏప్రిల్ 30లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఆయా అక్రిడిటేషన్ కమిటీల ఆమోదం పొందిన అర్హులైన జర్నలిస్టులకు మే 1 నుంచి మే 10లోపు అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రభుత్వానికి నివేదికను పంపాలని కలెక్టర్లకు సమాచారం అందించారు. ఈ మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది జర్నలిస్టులకు లబ్ధి చేకూరనుంది.

# రాష్ట్ర భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి నియామకం అధికారిక ఉత్తర్వులు విడుదల



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

State Security Advisor – Appointment of Sri B.Shivadhar Reddy, IPS., as State Security Advisor to Government – Orders – Issued

GENERAL ADMINISTRATION (SPECIAL.A) DEPARTMENT

G.O.Rt.No.559 Dated :29.04.2026

***

ORDER:

Government hereby appoint Sri B. Shivadhar Reddy, IPS., Director General of Police, Telangana, on superannuation as the State Security Advisor (SSA), to advise the Government on the issues concerning Police, Law and Order, Internal Security, Crime Control, Narcotics Control and Road Safety for a period of three(3) years from the date of assumption of charge.

2. The terms and conditions of the above appointment are as mentioned below:
i) He shall have the status and rank of Chief Secretary to Government.
ii) He shall be paid a fixed remuneration of Rs.2.25 lakh per month.
iii) He is entitled to office accommodation.
iv) He is entitled to rent free accommodation or HRA of Rs.50,000/- in lieu of rented or own house.
v) TA & DA will be admissible on par with that applicable prior to his retirement.
vi) Medical reimbursement is admissible on par with AIS officers.
vii) He will be provided with a Government Vehicle.
viii) Home Department shall provide necessary staff/official establishment mentioned below along with the budget.
a) OSD - 01
b) Private Secretary - 01
c) Personal Assistant - 01
d) Driver - 02
e) Office Subordinate - 04

3. The expenditure on the above shall be met from regular budget of the Home Department.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
K.RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Officer concerned.
The Pay & Accounts Officer, Telangana, Hyderabad.
The Accountant General (A&E), Telangana, Hyderabad.
Copy to:
The Deputy Pay & Accounts Officer, Telangana Secretariat, Hyderabad.
All Departments in Secretariat.
The PS to Spl. Chief Secretary to Governor, Lok Bhavan, Hyderabad.
The PS to all Hon'ble Ministers
The PS to Prl. Secys/Secys/Spl.Secy/OSD to CM
The PS to CS/ Prl. Secy. GAD
The PS to Addl. Secretary to Govt.(Protocol),GAD
The Home Department for necessary action.
Sc/sf

//FORWARDED BY ORDER//

SECTION OFFICER

న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా, సీనియర్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హోదాలో పదవీ విరమణ పొందిన ఆయన ఈ నూతన బాధ్యతలను చేపట్టనున్నారు. ఈ మేరకు ఆయన నియామకానికి సంబంధించి ఇవాళ ప్రభుత్వం జీవో నెం.559ను విడుదల చేసింది.

మూడేళ్ల కాలపరిమితి.. కీలక బాధ్యతలు

రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మూడేళ్ల పాటు కొనసాగుతారు. ఆయన ప్రధానంగా పోలీసు యంత్రాంగం, శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, నార్కోటిక్స్ కంట్రోల్, రోడ్డు భద్రత లాంటి అంశాలపై ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందించనున్నారు. అదేవిధంగా శివధర్ రెడ్డికి చీఫ్ సెక్రటరీ హోదాతో పాటు నెలకు రూ.2.25 లక్షల వేతనాన్ని చెల్లించనున్నారు. నివాస సదుపాయానికి అదనంగా నెలకు రూ.50 వేల ఇంటి అద్దె భత్యం పొందుతారు. ప్రభుత్వ వాహనంతో పాటు పదవీ విరమణకు ముందు పొందిన విధంగానే టీఏ, డిఏ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారు శివధర్ రెడ్డికి వర్తించనున్నాయి.

ప్రత్యేక కార్యాలయం.. సిబ్బంది కేటాయింపు : రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి కార్యకలాపాల కోసం హోంశాఖ ప్రత్యేక సిబ్బందిని కేటాయించింది. ఇందులో ఒక ఓఎస్‌డీ, ప్రైవేట్ సెక్రటరీ, పర్సనల్ అసిస్టెంట్, ఇద్దరు డ్రైవర్లు, నలుగురు ఆఫీస్ సబార్డినేట్లు ఉంటారు. ఈ నియామకానికి సంబంధించిన ఖర్చులను హోం శాఖ బడ్జెట్ నుంచి భరించనున్నారు. దీంతో రాష్ట్రంలో అంతర్గత భద్రత, శాంతిభద్రతల విషయంలో శివధర్ రెడ్డికి ఉన్న అపారమైన అనుభవం రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతగానో దోహదపడనుంది.

# ఇటుక కూలీ నుంచి ట్రాఫికింగ్ కింగ్‌పిన్ మురుగన్ లింకులపై దర్యాప్తు

న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం): సంచలనం సృష్టిస్తున్న హైదరాబాద్‌లో చైల్డ్ ట్రాఫికింగ్ ఎపిసోడ్‌లో మాఫియా నెట్ వర్క్ అందరిని షాక్ కు గురిచేస్తోంది. హైదరాబాద్‌లో చిన్నారుల అక్రమ రవాణాకు కొన్ని ఫెర్టిలిటీ సెంటర్లు సహకరించడం కలకలం రేపుతోంది. చిన్నారుల అక్రమ రావాణాకు సహకరిస్తున్న మూడు ఫెర్టిలిటీ సెంటర్లలో గుజరాత్ పోలీసులు సోదాలు నిర్వహించారు. చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్‌ను అరెస్టు చేసిన గుజరాత్ పోలీసులు అతడి నెట్ వర్క్ పై ఆరా తీస్తున్నారు. మురుగన్ గ్యాంగ్‌తో ఫెర్టిలిటీ సెంటర్ల సంబంధాలపై విచారణకు హైదరాబాద్ వచ్చిన గుజరాత్ పోలీసులు.. కూకట్ పల్లి, సికింద్రాబాద్, బంజారాహిల్స్ లో సోదాలు చేశారు.

ఇటుక బట్టి టు కింగ్ ఫిన్: అయితే ఈ కేసులో మరుగన్‌కు సంబంధించిన విషయాలు సంచలనంగా మారాయి. ఆదిలాబాద్‌లో గతేడాది వరకు ఇటుకల బట్టిలో పని చేసిన మురుగన్ అలియాస్ నాగరాజు ఒక్క ఏడాదిలోనే చైల్డ్ ట్రాఫికింగ్‌లో కింగ్ పిన్‌గా ఎదిగిన తీరు అందరిని ఆశ్చర్యపరుస్తోంది. నిజానికి గతేడాది చైతన్యపురి పీఎస్ లో నమోదైన ఫెర్టిలిటీ కేసులో మురుగన్ పేరు వెలుగులోకి వచ్చింది. దీంతో అతడు గతేడాది 3 నెలల పాటు జైలులో ఉండి గత జులైలో విడుదలై బయటకు వచ్చాడు. ఆ తర్వాత ఏకంగా దేశవ్యాప్తంగా చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నట్లు గుజరాత్ పోలీసులు గుర్తించారు. మురుగన్ భార్య కృష్ణవేణి మరో గ్యాంగ్‌ను నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మురుగన్ గ్యాంగ్ 25 మంది చిన్నారుల విక్రయాలు చేసినట్లు గుర్తించారు. ప్రస్తుతం గుజరాత్ పోలీసుల అదుపులో ఉన్న మురుగన్ గ్యాంగ్ కు ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయనేదానిపై అధికారులు దృష్టి సారించారు.

# ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు: ప్రభుత్వానికి షర్మిల వార్నింగ్




న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం): డీజిల్ కోసం రైతులు, పెట్రోల్ కోసం సాధారణ ప్రజలు గంటల కొద్ది క్యూలో పడిగాపులు కాస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. అత్యవసర స్థితిలో ప్రజా అవసరాలపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం బడా కాంట్రాక్టర్ల కోసం మాట్లాడటం, వారి ప్రయోజనాలే ముఖ్యంగా పని చేయడం, వారి కోసమే ప్రత్యేకంగా డీజిల్ సరఫరా కోరడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఇదేనా ఈ ప్రభుత్వ ధోరణి? అని షర్మిల నిలదీశారు. రైతు కన్నా కాంట్రాక్టర్ ముఖ్యమా? అని, ప్రజల కష్టాల కన్నా అమరావతి పనులే ప్రాధాన్యమా? అని వ్యాఖ్యానించారు. ఇది పాలన కాదని, పూర్తిగా ప్రాధాన్యతల వైఫల్యమని మండిపడ్డారు. ముందుగా రైతులకు, సాధారణ ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా సాగేలా చూడాలన్నారు. ఆ తరువాతే కాంట్రాక్టర్లకు ప్రత్యేక సదుపాయాలపై మాట్లాడాలని సూచించారు. ప్రజలు ఎలా పోతే ఏంటని, తమకు కాంట్రాక్టర్లే ముఖ్యం అనుకుంటే, ప్రజల కష్టాలను పట్టించుకోని ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని వైఎస్ షర్మిల హెచ్చరించారు.

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు జూలై 31 వరకు 25 శాతం రాయితీ

న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం): లే అవుట్ రెగ్యులరైజ్ స్కీం(ఎల్ఆర్ఎస్)కు ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. కానీ ప్రభుత్వం మాత్రం భారీగా ఆశలు పెట్టుకున్నది. వీటి ద్వారా ప్రభుత్వం రూ.10వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనావేసింది. కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా గతేడాది నాలుగు నెలల్లో రూ.రెండువేల కోట్ల ఆదాయం మాత్రమే సమకూరింది. అయినా సరే 'ఎంతవస్తే.. అంతే.. 25శాతం రాయితీ గడువు ఇద్దాం.' అంటూ మరోసారి మూడు నెలల పాటు మే 1 నుంచి 31జులై వరకు రాయితీ కల్పిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. గతంలో సుమారు ఆరు లక్షలకుపైగా దరఖాస్తుదారులు ఫీజు చెల్లించినా.. రెండు లక్షల మందికి మాత్రమే ప్రొసీడింగ్స్ ఇచ్చారు.

| నెల | ఎల్ఆర్ఎస్ ఫీజు (రూ. కోట్లలో) | రాయితీ (రూ. కోట్లలో) |
|---|---|---|
| ఫిబ్రవరి | 1.18 | 0.06 |
| మార్చి | 1,402.02 | 482.00 |
| ఏప్రిల్ | 353.17 | 121.62 |
| మే | 119.84 | 40.99 |
| జూన్ 15 వరకు | 9.81 | 3.65 |
| మొత్తం | **2,000.75** | **648.43** |

ఎల్ఆర్ఎస్ ప్రోగ్రెస్..

రాష్ట్రవ్యాప్తంగా 26.15లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయి. 6.04లక్షల దరఖాస్తులను తిరస్కరించారు. 20.11లక్షల దరఖాస్తులకు అధికారులు ఫీజు ఇంటిమేషన్ లెటర్లు పంపించారు. ఇప్పటి వరకు 6.26లక్షల మంది దరఖాస్తుదారులు మాత్రమే ఫీజు చెల్లించారు. వీటిలో సుమారు రెండు లక్షల మందికి అధికారులు ప్రొసీడింగ్స్ జారీచేశారు. అయితే ఇరిగేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి దరఖాస్తులను వెరిఫై చేస్తున్నారు. ఈ మూడు శాఖలకు సంబంధించిన అధికారులు పరిశీలించిన తర్వాతనే ఫైనల్ ప్రొసీడింగ్స్ ఇచ్చారు.


ఆదాయంపైనే ఆశలు..

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ద్వారా ఇప్పటివరకు రూ.రెండు వేల కోట్ల ఆదాయం వచ్చింది. ఫీజులో రాయితీ ఇవ్వకముందు(20 ఫిబ్రవరి 2025) రూ.114.73కోట్ల ఆదాయం సమకూరింది. ప్రభుత్వం ఫిబ్రవరి 20 నుంచి 25శాతం రాయితీ కల్పిస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఫిబ్రవరిలో రూ.1.18కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. మార్చిలో రూ.1,402.02 కోట్ల ఆదాయం వచ్చింది. ఇక్కడి నుంచి క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఏప్రిల్ లో రూ.353.17కోట్లు, మేలో రూ.119.84కోట్లు, జూన్ 15 వరకు రూ.9.81కోట్లు మాత్రమే వచ్చింది. అయినా ఫరవాలేదని ప్రభుత్వం ఈనెలాఖరుకు 25శాతం రాయితీ గడువును పొడిగించింది.

మరోసారి అవకాశం

రాష్ట్రంలో అనుమతుల్లేని లేఅవుట్లను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులు, చార్జీల్లో 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. 1మే నుంచి 31జులై వరకు ఈ అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్ ఈ మేరకు బుధవారం జీవో ఎంఎస్ నెం.131 జారీచేశారు.

# ఏపీ, తెలంగాణకు చల్లని కబురు.. రాబోయే మూడు రోజులు వర్షాలు



న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం): ఎండలతో మండిపోతున్న తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. రెండు రాష్ట్రాలలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ద్రోణి ప్రభావంతో ఏపీ, తెలంగాణలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ద్రోణి అంతరాయం నేడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి తమిళనాడు మీదుగా మున్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి ఉన్నట్టు పేర్కొంది. దాని ఫలితంగా గురువారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచడంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అదే విధంగా శుక్ర, శనివారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని, ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది.

దక్షిణ కోస్తాలో మూడు గురు,శుక్ర, శనివారాలు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. వేడి, తేమ మరియు అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం కూడా ఉందని తెలిపింది. రాయలసీమలో గురువారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని అంచనా వేసింది. శుక్ర, శనివారం తేలికపాటి నుండి మోస్తరువర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి రెండు చోట్ల కురుస్తాయని పేర్కొంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం తెలంగాణలో బుధవారం ద్రోణి అస్థిరత ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి తమిళనాడు మీదుగా మున్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి 0.9 కి.మి ఎత్తులో విస్తరించి ఉంది. రాష్ట్రంలో గురు, శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉంది. మూడు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు కూడా ఇదే స్థాయిలో ఉండే అవకాశం ఉన్నట్టు వాతావరణశాఖ స్పష్టం చేసింది. కొన్ని జిల్లాల్లో ఒక్కడక్కడా ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది.

# 'ముగ్గురితో నాభార్య ఎఫైర్'

## టెకీ సీతారాం సూసైడ్ కేసులో సంచలన విషయాలు



న్యూస్ డెస్క్, 30 ఏప్రిల్ (ఇది కద నిజం): సోషల్ మీడియాలో పరిచయమైన యువకుడితో తన భార్య వెళ్లిపోయిందనే ఆవేదనతో ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ హుస్సేన్ సాగర్?లో దూకి ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సీతారాం(36) కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. భార్య రేణుక అరాచకాలకు సీతారం బలైపోయినట్లు స్పష్టం అవుతోంది. నా చావుకు నా భార్య వివాహేతర సంబంధాలే కారణం అని అనేక మందితో ఆమె అక్రమ సంబంధాలు కొనసాగించిందంటూ సీతారాం చనిపోవడానికి ముందు రాసిన 19 పేజీల సూసైడ్ లేఖ తాజాగా బయటకు వచ్చింది. ఇందులో తన భార్య సాగించిన అరాచకాలనన్నింటిని వివరించగా పోలీసులు ఆమెతో పాటు అమె లవర్లను అరెస్టు చేశారు.

ప్రైవేట్ వీడియోలు ఇన్‌స్టాలో పోస్ట్: 2018లో రేణుకతో తనకు వివాహం జరిగిందని ఆ తర్వాత జరిగిన పూర్తి వివరాలు తన లేఖలో రాసుకున్నాడు సీతారాం. రేణుక ఏడాదిన్నర సమయంలోనే ముగ్గురితో వివాహేతర సంబంధం పెట్టుకుందని అందులో ఒకరితో ప్రైవేట్‌గా ఉన్న సమయంలో ఆ వీడియోలను రికార్డు చేసిందని పేర్కొన్నాడు. వాటిని రమణ అనే వ్యక్తి ఇన్ స్టాగ్రామ్ లో పోస్టు చేశాడని వాటిని చూసి నేను ఎలా తట్టుకోవాలంటూ తన ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ వీడియోలను చూశాకే రేణుక నిజస్వరూపం ఏంటో తెలిసిందని ఆ తర్వాత తాను రేణుకకు ఎంత నచ్చజెప్పినా ఆమె వ్యవహార శైలి మారకపోగా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించిందని పేర్కొన్నాడు. తనకు నెలకు 2 లక్షల జీతం, నా భార్యను చాలా బాగా చూసుకున్నాను. అయినా ఆమె ఇంత మందితో అక్రమ సంబంధాలు పెట్టుకుంది. ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా భార్యను గుడ్డిగా నమ్మడమే నేను చేసిన తప్పా అంటూ సీతారాం ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ కేసులో సీతారాం రాసిన ఈ సూసైడ్ నోట్ పోలీసుల దర్యాప్తులో కీలకంగా మారింది.

# పిట్లంలో ఘనంగా అఖండ హరినామ సప్త కార్యక్రమం



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 30: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో సోమవారం సప్త కార్యక్రమం ఊరేగింపును భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి భజన పాటలు, కీర్తనలు ఆలపిస్తూ అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పిట్లం మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయం వద్ద మహిళలు పెద్ద ఎత్తున బోనాలు తీసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన కీర్తన మహారాజులు, గ్రామ పెద్దలు, పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, నాయకులు మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాముల సెట్, బుడాల నవీన్ ల పాటు భక్తులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను స్థానిక సర్పంచిని సంప్రదించి తెలుసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా పిట్లం మాజీ ఎంపీపీ కవిత విజయ్ పెళ్లిరోజు వేడుకలు



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 30: కామారెడ్డి జిల్లా పిట్లం మండల మాజీ ఎంపీపీ కవిత విజయ్ పెళ్లిరోజు సందర్భంగా ప్రత్యేక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కుమ్మరి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. పెళ్లిరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమాలలతో సన్మానించారు. అనంతరం కవిత విజయ్ దంపతులకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్సా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల లక్ష్మణ్, కరీం, గాండ్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# దుర్గ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

## అభినందించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



ఇది కద నిజం: సికింద్రాబాద్ పరిధిలోని లాలాపేట దుర్గ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి (SSC) ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. మోండా మార్కెట్‌లోని ఆయన నివాసంలో స్కూల్ ప్రిన్సిపాల్ నరసింహా రెడ్డి నేతృత్వంలో విద్యార్థులు పద్మారావు గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పరీక్షల్లో 575 మార్కులతో టాపర్‌గా నిలిచిన ఛార్మి, 547 మార్కులు సాధించిన రోహిత్, 541 మార్కులు పొందిన పల్లవితో పాటు ఇతర విద్యార్థులను ఆయన శాలువాలతో సత్కరించి, వారి భవిష్యత్తు మరిన్ని విజయాలతో సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కష్టాన్ని, ఉపాధ్యాయుల కృషిని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు.

# ప్రొద్దుటూరులో అక్రమ కట్టడాల మధ్య నడుస్తున్న..చీకటి ఒప్పందం..!!



కడపజిల్లా(ఇది కద నిజం)ఏప్రిల్ 30:ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో అధికార యంత్రాంగం మరియు అక్రమ కట్టడాల మధ్య నడుస్తున్న.. చీకటి ఒప్పందం.. మరోసారి బహిర్గతమైంది.స్థానిక తాత్కాలిక కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న ఎస్ఎస్ మాల్ అక్రమ నిర్మాణాలపై,పది కోట్ల రూపాయల జరిమానా వసూలు చేయడంలో కమిషనర్ చూపుతున్న నిర్లక్ష్య వైఖరిపై మాజీ టిడిపి ఇన్చార్జ్ ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గురువారం ప్రవీణ్ ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని ఎస్ఎస్ మాల్ పై విధిస్తున్న పెనాల్టీని ఇప్పటివరకు ఎందుకు రాబట్టలేదని కమిషనర్‌ను నేరుగా నిలదీశారు.గత పాలనలో అక్రమ కట్టడాలక్రమబద్ధీకరణ చట్టం కింద విధించిన భారీ జరిమానాను,ప్రస్తుత మా ప్రభుత్వం వచ్చిన వసూలు చేయకపోవడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని కమిషనర్ ను సూటిగా ప్రశ్నించారు.?అక్రమ కట్టడాల గురించి,పెనాల్టీల గురించి మున్సిపల్ ఛాంబర్‌లో ఉక్కు ప్రవీణ్ కమిషనర్ల మధ్య చర్చ జరుగుతుండగా,అక్కడ ఉన్న విలేకరిని చూసి కమిషనర్ ఒక్కసారిగా ఆగ్రహానికి గురయ్యారు.వాస్తవాలను బయటపెట్టేందుకుప్రయత్నిస్తున్న సదరు విలేకరిని ఛాంబర్ నుంచి బయటకు పంపించివేయడం,కమిషనర్ భయానికి,ఆ అక్రమ కట్టడాలతో వారికి ఉన్న సంబంధానికి నిదర్శనమని ప్రవీణ్ విమర్శించారు.





# పిట్లంలో ఎరువులు, విత్తన దుకాణాలపై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ తనిఖీలు

ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 30: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో గురువారం మండల స్థాయి ఎరువుల టాస్క్ ఫోర్స్ బృందం పలు ఎరువులు, విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి వినోద్, తహశీల్దార్ మహేందర, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆంజనేయులు పాల్గొన్నారు. తనిఖీల్లో భాగంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, గోడౌన్‌లలో ఉన్న నిల్వలతో సరిపోల్చారు. నిల్వలలో ఏవైనా తేడాలు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఎరువులు, విత్తనాలను నిబంధనల ప్రకారం రైతులకు మాత్రమే యాప్ ద్వారా విక్రయించాలని సూచించారు. అదేవిధంగా రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేయడంతో పాటు సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ధృవీకరించబడిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే నిల్వల వివరాల పట్టికను దుకాణం ముందు స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో లైసెన్స్ లేకుండా ఎరువులు, విత్తనాలు విక్రయించే వారినుంచి రైతులు కొనుగోలు చేయవద్దని తెలిపారు. అలాంటి అక్రమ విక్రయాల సమాచారం అధికారులకు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.





# శేఖాపూర్‌లో మొక్కజొన్న పంటకు అగ్ని ప్రమాదం

ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 30: బాధిత రైతులను పరామర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం శేఖాపూర్ గ్రామంలో నిన్న రాత్రి పంట పొలాల్లో మొక్కజొన్న పంటకు అగ్ని ప్రమాదం సంభవించి విస్తారంగా పంట కాలిపోయింది. ఈ ఘటనతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు గురువారం ఉదయం వెంటనే గ్రామానికి చేరుకుని బాధిత రైతుల పొలాలను పరిశీలించారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి నష్ట వివరాలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి ఘటనపై పూర్తి సమాచారం సేకరించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా విచారణ చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అలాగే పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణమే నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# టిడిపి నేతలంతా వై.ఎస్ జగన్ నామస్మరణ..!!




కడపజిల్లా(ఇది కద నిజం) ఏప్రిల్ 30: అమరావతి కాంట్రాక్టర్లకు డీజిల్ కొరత రానేకూడదని, వారు ఎలాంటి ఇబ్బందులు పడనే కూడదని తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర ప్రజానీకం, రైతాంగం తీవ్రంగా నష్టపోయినా, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా ఏమి కాదన్న వింత ధోరణితో రిటైల్ పెట్రోల్ బంకుల్లో సామాన్యులకు డీజిల్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. .ఎస్ జగన్ సినిమాకు ఎండ్ కార్డ్ వేసేది,పసుపు సైన్యమేనని మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలను ఆయన తిప్పి కొట్టారు. లోకేష్ మాటలు ఉత్తర కుమారుడి ప్రగల్భాలను గుర్తుకు తెస్తున్నాయని ధ్వజమెత్తారు. టిడిపి కార్యవర్గ ప్రమాణస్వీకారంలో చంద్రబాబు,లోకేష్ మొదలు టిడిపి నేతలంతా వై.ఎస్ జగన్ నామస్మరణ చేశారని ఎద్దేవా చేశారు. దీనిని బట్టే జగన్ అంటే కూటమి నేతలకు ఎంత భయమో స్పష్టమైందని ఆయన ఎద్దేవా చేశారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఈగ రాజారెడ్డి



నెల్లూరు జిల్లా రాపూరు (ఇది కద నిజం):-నెల్లూరు జిల్లాలోని రాపూరు మండలం గోనుపల్లి గ్రామపంచాయతీలో గౌనుపల్లి గ్రామంలో బిసి కాలనీ నివాసి అయిన ఓర్చు నరసమ్మ. ఈరోజు గురువారం మరణించడమైనది.వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించిన గోనుపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ఈగ రాజా రెడ్డి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5000/- (ఐదువేల రూపాయల)ను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగినది. ఇది ఈ గ్రామపంచాయతీ లో ఎప్పుడూ జరుగుతున్న కార్యక్రమం. పేదలకు నేనున్నానంటూ ముందుకు వచ్చే రాజారెడ్డి కి గ్రామస్తులు మరియు పలువురు చనిపోయిన కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవడం చాలా మంచి కార్యక్రమం అని చెప్పుకొచ్చారు.

# ముఠాకక్షలు మానండి

## ఆత్మీయంగా జీవిద్దాం.. మన బిడ్డల బంగారు భవితకు బాటలు వేద్దాం..



కడపజిల్లా (ఇది కద నిజం) ఏప్రిల్ 30:జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి దువ్వూరు పియస్ పరిధిలోని నారాయణపల్లె గ్రామంలో వర్గకక్షలు మరియు సైబర్ నేరాలవల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ పోలీస్ కళాజాగృతి బృందం ఇన్చార్జి.నరసరామ్ బృందం ఆధ్వర్యంలో మేలుకొలుపు నాటక,పాటల ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా దువ్వూరు యస్.ఐ ధనుంజయుడు మాట్లాడుతూ..ఆత్మీయంగా జీవిద్దాం.మన బిడ్డల బంగారు భవితకు బాటలువేద్దాం..అని పేర్కొన్నారు.వర్గ కక్షలకు దూరంగా ఉంటూ మీపిల్లలకు మంచి విద్య అందించాలని, వ్యవసాయరంగంలో మేలైన సేద్య విధానాల ద్వారా మంచి దిగుబడులు సాధించాలని, సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్గకక్షలతో ఉన్నవారి జీవితాల్లో మార్పు కోసం నాటిక ద్వారా ప్రజలకు అవగాహనకల్పిస్తున్నామన్నారు.పోక్సో యాక్టు,పిల్లల భద్రత,బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్,డయల్ 112, రహదారి భద్రత,సోషల్ మీడియా,సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను దువ్వూరు ఎస్.ఐ

వివరించారు.కళాజాగృతి బృందం ప్రదర్శించిన మేలుకొలుపు నాటకం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుందని,ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు..

# 10లో కాకినాడ జిల్లాకు 14వ స్థానం

## మే 25 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు



కాకినాడ (ఇది కద నిజం) ఏప్రిల్ 30: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 10వ తరగతి పరీక్షల ఉత్తీర్ణతలో కాకినాడ జిల్లాకు 14వ స్థానం లభించింది. ఉత్తీర్ణత కానీ విద్యార్థుల కోసం మే 25 నుంచి జూన్ 4వ తేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) పి రమేష్ తెలిపారు.10వ తరగతి పరీక్షల ఫలితాలు రాష్ట్రవ్యాప్తంగా గురువారం విడుదల చేశారు. దీనికి సంబంధించిన వివరాలను డీఈఓ రమేష్ తన కార్యాలయంలో విలేఖర్లతో వివరాలను వెల్లడించారు.

ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా నుండి పదవ తరగతి పరీక్షలకు నిమిత్తం 28 వేల 289 మంది హాజరు కాగా 24 వేల 347 మంది 86.08 శాతంతో ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. వీరిలో బాలురు 11,738 మంది బాలికలు 12, 609 మంది ఉన్నారని చెప్పారు. ఉత్తీర్ణత కాని విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలను మే 20వ తేదీ నుండి జూన్ 4 వరకు నిర్వహించనున్నట్లు డిఈవో చెప్పారు. ఆ విద్యార్థుల ఇళ్లకు తమ ఉపాధ్యాయులు వెళ్లి వారి తల్లిదండ్రుల ఆర్థిక, స్థితిగతులను తెలుసుకొని మరలా పరీక్ష రాయించేందుకు ఉత్తీర్ణత అయ్యే విధంగా తగు శిక్షణ ఇస్తామని రమేష్ పేర్కొన్నారు. అలాగే 24 వేల 347 మంది ఉత్తీర్ణతతో కాకినాడ జిల్లాకు ఏడో స్థానం దక్కిందన్నారు. గత ఏడాది కాకినాడ జిల్లాకు 80.24 శాతంతో 15వ స్థానం లభించగా ఈ సారి మరింత మెరుగు కావడం ఆనందం కలిగించిందని డిఈఓ రమేష్ తన అభిప్రాయంను వ్యక్తం చేశారు.


# సినిమా న్యూస్

## శ్రీ విష్ణు నెక్ట్స్ మూవీ టైటిల్ ఫిక్స్

మోస్ట్ టాలెంటెడ్ టాలీవుడ్ నటుడు శ్రీ విష్ణు గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈ నటుడు కెరీర్ ప్రారంభంలో ఎన్నో సినిమాల్లో చిన్న పాత్రల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం సినిమాల్లో హీరోగా నటిస్తూ మంచి జోష్‌లో కెరీర్‌ను ముందుకు సాగిస్తున్నాడు. ఇదిలా ఉంటే తాజాగా ఈ నటుడు తరుణ్ భాస్కర్ హీరోగా రూపొందిన గాయపడ్డ సింహం చిత్రంలో కీలక పాత్రలో నటించాడు. ఇప్పటికే ఈ విషయాన్ని మూవీ బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా ట్రైలర్‌లో కూడా శ్రీ విష్ణు కనిపించాడు. ఈ చిత్రంలో ఆయన ఎక్స్టెండెడ్ కామియో పాత్రలో కనిపించబోతున్నట్లు మూవీ యూనిట్ తెలిపింది.

ఈ సినిమాలో ఆయన తక్కువ సమయం మాత్రమే కనిపించినా, ప్రేక్షకులను అద్భుతంగా ఆకట్టుకోబోతున్నట్లు సమాచారం. ఇకపోతే గాయపడ్డ సింహం చిత్రానికి సీక్వెల్‌గా మరో మూవీని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ సీక్వెల్‌లో శ్రీ విష్ణు ప్రధాన పాత్రలో కనిపించనున్నారని టాక్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సీక్వెల్‌కు 'పోరాట సింహం' అనే టైటిల్‌ను ఖరారు చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని, దీనిని సినిమా చివర్లో అనౌన్స్ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఈ చిత్రంపై తెలుగు ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. మరి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.





## 'మా ఇంటి బంగారం'

### సినిమా వాయిదా?

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిస్తూ, తన సొంత బ్యానర్‌పై నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'మా ఇంటి బంగారం'. నందిని రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే 15న విడుదల చేస్తామని చిత్ర బృందం గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే.. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా విడుదల తేదీ మారినట్లు సినీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐపీఎల్ సందడి నెలకొంది. మే నెలలో అత్యంత కీలకమైన ప్లే ఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సమయంలో సినిమాను విడుదల చేస్తే, ప్రేక్షకుల దృష్టి థియేటర్ల కంటే క్రికెట్ పైనే ఎక్కువగా ఉంటుందని మేకర్స్ ఆందోళన చెందుతున్నారు.

దీనివల్ల బాక్సాఫీస్ కలెక్షన్లపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని భావించిన సమంత, నందిని రెడ్డి, సినిమాను జూన్ 4న విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్న 'టాక్సిక్' సినిమా కూడా వాయిదా పడటంతో, ఆ తేదీని సమంత తన సినిమా కోసం వినియోగించుకోవాలని చూస్తున్నారు. జూన్ మొదటి వారంలో పెద్ద సినిమాల పోటీ తక్కువగా ఉండటం 'మా ఇంటి బంగారం' చిత్రానికి కలిసొచ్చే అంశం. దీనివల్ల సోలో రిలీజ్ దక్కడంతో పాటు వసూళ్లు కూడా ఆశాజనకంగా ఉంటాయని చిత్ర బృందం అంచనా వేస్తోంది. సమంత కెరీర్‌లో ఈ సినిమా చాలా కీలకం. సొంత నిర్మాణ సంస్థలో వస్తున్న మొదటి ప్రాజెక్ట్ కావడంతో, ప్రమోషన్స్, రిలీజ్ డేట్ విషయంలో ఎక్కడా తగ్గకూడదని ఆమె భావిస్తోంది. త్వరలోనే ఈ వాయిదాపై చిత్ర బృందం నుండి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.




## హిట్ కాంబో రిపీట్

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్, మాస్ డైరెక్టర్ సంపత్ నంది కాంబినేషన్‌లో హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామా 'భోగి'. శ్రీ సత్య సాయి బ్యానర్‌పై కే.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుండి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చి మేకర్స్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేశారు. ఈ సినిమాలో శర్వానంద్ సరసన నటించే హీరోయిన్ ఎవరనే సస్పెన్స్‌కు ఎట్టకేలకు తెరదించారు. ఒకప్పుడు 'శతమానం భవతి' వంటి బ్లాక్ బస్టర్ హిట్‌తో మెప్పించిన శర్వానంద్ – అనుపమ పరమేశ్వరన్ జోడి, ఇప్పుడు 'భోగి' సినిమాతో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమైంది. అనుపమ ఈ చిత్రంలో నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటిస్తూ, ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు చిత్రబృందం. ఈ సినిమాలో 'కందుల సులోచనా రాణి' అనే పాత్రలో కనిపించబోతున్నట్లు వెల్లడించారు.

విడుదలైన పోస్టర్‌లో అనుపమ లుక్ అందరినీ ఆశ్చర్యపరిచింది. రింగుల జుట్టు సుందరి ఈసారి పక్కా పల్లెటూరి అమ్మాయిగా మారిపోయింది. తలపై బుట్టలో మోదుగు ఆకుల కట్టలు, భుజానికి వేలాడుతున్న మరికొన్ని ఆకులు, చేతిలో క్యారేజీ పట్టుకుని వెళ్తున్న అనుపమ లుక్ అదిరిపోయింది. కాళ్ళకు చెప్పులు కూడా లేకుండా, ఎండలో నడుచుకుంటూ వెళ్తున్న ఆమె రూపం ప్రకృతి బిడ్డలా కనిపిస్తోంది. "కందుల సులోచన రాణిని కలవండి.. ప్రకృతి బిడ్డ.. గంగా ఇల్లు కందుల గౌరవం.. భోగి ఆత్మ" అంటూ ఈ పాత్రకు ఇచ్చిన క్యాప్షన్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రానికి మాస్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, అనుపమతో పాటు డింపుల్ హయాతి కూడా కీలక పాత్రలో నటించనుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమాను ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. గత ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్న అనుపమ, 'భోగి'తో మరో ఘన విజయాన్ని తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది. శర్వానంద్ మాస్ లుక్, అనుపమ పల్లెటూరి అందం తోడవ్వడంతో 'భోగి' బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ కావడం ఖాయం అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## రిజెక్షన్‌ను జయిస్తేనే విజయం



రిజెక్షన్స్ ఎదురైనప్పుడు గుండె బరువెక్కిపోతుంది. కానీ వాటిని స్వీకరించినప్పుడు మాత్రమే జీవితం ముందుకు సాగుతుంది అని చెప్పుకొచ్చాడు స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్. తాజాగా ఆయన పూరి మ్యూజింగ్స్‌లో ఈ విషయాలపై మాట్లాడుతూ.. 'రిజెక్షన్ అనేది సహజం. అది ఉద్యోగ అవకాశం కావచ్చు, ఏదైనా రిలేషన్ కావచ్చు, మీరు ఎన్నాళ్ల నుంచో ఆశించిన కల కావచ్చు. ఇలా ఏవిషయంలో అయినా రిజెక్షన్స్ ఎదురైనప్పుడు వాటిని మనం స్వీకరించినప్పుడే జీవితం ముందుకుసాగుతుంది. రిజెక్షన్ ఎదురైనప్పుడు గుండె బరువెక్కిపోతుంది, ఇక ఇంతేనా అనిపిస్తుంది. కానీ వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగాలి. ఎవరో మిమ్మల్ని కాదు అనుకున్నంత మాత్రన అక్కడితో మీ ప్రయాణం ఆపేయాల్సిన అవసరం లేదు, మీ విలువ కూడా ఏం తగ్గిపోదు.. మళ్లీ కొత్తగా ప్రారంభించాలి. వాటిని మించిన కొత్త అవకాశాలు రావచ్చేమో. అందుకే ఎప్పుడు ప్రయాణం ఆపకూడదు' అంటూ చెప్పుకొచ్చాడు.